www.eenadupratibha.net

# BOARD OF SECONDARY EDUCATION (TELANGANA)

## SUMMATIVE ASSESSMENT – I

## TENTH CLASS SOCIAL STUDIES MODEL PAPER

## PAPER – II (TELUGU VERSION)

సమయం: 2 గం.45 ని. | పార్టు – A & B | గరిష్ఠ మార్కులు: 40

సూచన: మీకు ఇచ్చిన 2 గంటల 45 నిమిషాల సమయంలో 15 నిమిషాల సమయం ప్రశ్నపత్రం చదివి అవగాహన చేసుకోవడానికి, 2.30 గంటలు జవాబులు రాయడానికి కేటాయించారు.

సమయం: 2 గం.15 ని. | పార్టు – A | గరిష్ఠ మార్కులు: 35

### సెక్షన్ – I

సూచనలు:

i) అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

ii) ప్రతి ప్రశ్నకు ఒక మార్కు.

iii) ప్రతి ప్రశ్నకు 1 – 2 వాక్యాల్లో సమాధానం రాయండి. $7 \times 1 = 7$

1. రెండో ప్రపంచ యుద్ధంలో ఏ పరిస్థితిలో జపాను లొంగిపోయింది?

2. ఏజెంట్ ఆరెంజ్ లక్షణాలు రెండు రాయండి.

3. రాయల్ నౌకాదళంలోని భారత సైనికులు ఎందుకు నిరాహారదీక్ష చేపట్టారు?

★ కింది పట్టికను చదివి 4, 5 ప్రశ్నలకు సమాధానాలను రాయండి.

| కాలపట్టిక | |
|---|---|
| మొదటి ప్రపంచయుద్ధం | 1914 – 1918 |
| వర్సెయిల్స్ ఒప్పందం | 1919 |
| నానా జాతిసమితి | 1920 – 1946 |
| తీవ్ర ఆర్థికమాంద్యం | 1929 – 1939 |

4. మొదటి ప్రపంచ యుద్ధానికి తక్షణ కారణం ఏమిటి?

5. ప్రపంచ శాంతి కోసం ఏర్పాటైన సంస్థ ఏది?

6. యుద్ధాల వల్ల ఎంతో నష్టపోతామని, కలిసి మెలసి ఉంటే లాభాలెన్నో ఉన్నాయని తెలిపే విధంగా తయారైన కరపత్రానికి పేరు (హెడ్డింగ్) పెట్టి దాన్ని రాయండి.

7. సంస్థానాల విలీనంలో సర్దార్ పటేల్ పాత్రను ప్రశంసించండి.

www.eenadupratibha.net

## సెక్షన్ – II

సూచనలు:

i) అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

ii) ప్రతి ప్రశ్నకు 2 మార్కులు.

iii) ప్రతి ప్రశ్నకు 4 – 5 వాక్యాల్లో సమాధానం రాయండి. 6 × 2 = 12

8. వర్సెయిల్స్ ఒప్పందం జర్మనీని ఎలా కృంగదీసింది?

9. తీవ్రమాంద్యం సంభవించినప్పుడు అమెరికా అధ్యక్షుడు ఏ చర్యలు చేపట్టారు?

10. కింది పట్టికను చదివి ఇచ్చిన ప్రశ్నకు జవాబు రాయండి.

| | | |
|---|---|---|
| సన్–యెట్–సెన్ కార్యక్రమం | మూడు సిద్ధాంతాలు | 1) జాతీయవాదం 2) ప్రజాస్వామ్యం 3) సామ్యవాదం |
| చియాంగ్ కైషేక్ మహిళల గురించి చెప్పిన మాటలు | మహిళలు నాలుగు సుగుణాలపై శ్రద్ధ పెట్టాలి | 1) పాతివ్రత్యం, 2) రూపం, 3) మాట, 4) పని |

ప్రశ్న: పైపట్టికను పరిశీలించి, విశ్లేషిస్తూ ఒక పేరాను రాయండి.

11. కింది పట్టికను చదివి ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వండి.

| రష్యాలో జరిగిన కొన్ని సంఘటనలు | | |
|---|---|---|
| తొలి రష్యన్ విప్లవం | – | 1917 |
| లెనిన్ మరణం | – | 1924 |
| పంచవర్ష ప్రణాళికలు | – | 1928 |
| తీవ్ర కరవు | – | 1929 – 1930 |

ప్రశ్నలు: 1) తొలిరష్యన్ విప్లవానికి మరో పేరేమిటి?

2) పంచవర్ష ప్రణాళికలను ఎవరు ప్రవేశపెట్టారు?

12. సుభాష్ చంద్రబోస్‌లో మీకు నచ్చిన గుణాలు ఏవి? ఎందుకు?

13. కింది పటాన్ని పరిశీలించి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి.




ప్రశ్నలు: 1) ఇది ఏ దేశానికి సంబంధించిన పటం?

2) పటంలో "A"తో సూచించిన ప్రదేశంలో నివసించే తెగ పేరేమిటి?

www.eenadupratibha.net

www.eenadupratibha.net

## సెక్షన్ – III

సూచనలు:

**i)** అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

**ii)** ప్రతి ప్రశ్నకు 4 మార్కులు.

**iii)** ప్రతి ప్రశ్నకు అంతర్గత వెసులుబాటు (Internal Choice) ఉంటుంది.

**iv)** ప్రతి ప్రశ్నకు 8 – 10 వాక్యాల్లో సమాధానం రాయండి. **4 × 4 = 16**

**14.** రెండో ప్రపంచ యుద్ధానికి దోహదం చేసిన ప్రత్యేక అంశాలను వివరించండి.

**(లేదా)**

తీవ్రమాంద్యం వల్ల ప్రజలు ఎలాంటి ఇబ్బందులకు గురయ్యారు?

**15.** భారతదేశం, పాకిస్థాన్‌ల మధ్య శాంతియుత వాతావరణం నెలకొల్పాలంటే ఎలాంటి చర్యలు చేపట్టాలి?

**(లేదా)**

ఈ మధ్య కాలంలో పర్యావరణం బాగా కలుషితమైంది. దీని నివారణకు మీరు ఇచ్చే సూచనలేవి?

**16.** ఫ్యూడల్ భూస్వాములు, రాజులు, పెట్టుబడిదారులు లాంటి దోపిడీదారులు లేని దేశాన్ని నిర్మించడానికి ఒక బృహత్ ప్రయోగం మొదలైంది. ఆధునిక పారిశ్రామిక సమాజాన్ని నిర్మిస్తూనే అసమానతలు, పుట్టుక, లింగం, భాష లాంటి ప్రాతిపదికన వివక్ష లేని సమాజాన్ని ఏర్పాటు చేయడానికి యు.ఎస్.ఎస్.ఆర్. ప్రయత్నించింది.

పై పేరాను చదివి దీనిపై మీ అభిప్రాయాన్ని రాయండి.

**(లేదా)**

బ్రిటిషర్ల మాదిరి ఫ్రెంచి వలస పాలకులు కూడా వలస పాలిత ప్రజలు అనాగరికులని, తమ పాలనతో ఆధునిక నాగరికత ఫలాలను అందించడం తమ కర్తవ్యమని వారు భావించారు. స్థానికులను నాగరికులుగా చేయడానికి విద్య ఒక మార్గంగా భావించారు. ఫ్రెంచివారికి చదువుకున్న కార్మికుల అవసరం ఉంది. కానీ విద్య వల్ల సమస్యలు ఉత్పన్నమవుతాయని భయపడసాగారు.

పై పేరాతో మీరు ఏకీభవిస్తారా? ఏకిభవించరా? ఎందుకో రాయండి.

www.eenadupratibha.net

www.eenadupratibha.net

**17.** కిందివాటిని మీకిచ్చిన ప్రపంచ పటంలో గుర్తించండి.

1) రష్యా 2) నాగసాకి 3) పోలెండ్ 4) ఆస్ట్రేలియా

జ:




www.eenadupratibha.net

(లేదా)

ప్రశ్న: కిందివాటిని మీకిచ్చిన ప్రపంచ పటంలో గుర్తించండి.

1) జర్మనీ 2) అమెరికా 3) సింగపూర్ 4) నల్ల సముద్రం

జ:




www.eenadupratibha.net

సమయం: 30 నిమిషాలు | పార్టు – B | మార్కులు: 5

సూచనలు:

i) అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

ii) ప్రతి ప్రశ్నకు $\frac{1}{2}$ మార్కు.

iii) ప్రతి ప్రశ్నకు ఇచ్చిన నాలుగు సమాధానాల్లో సరైన సమాధానాన్ని ఎన్నుకుని, దాన్ని సూచించే ఆంగ్ల అక్షరాన్ని (A, B, C, D) బ్రాకెట్లలో పెద్ద అక్షరంతో రాయండి.

iv) దిద్దిన, చెరిపివేసి రాసిన సమాధానాలకు మార్కులు ఇవ్వరు. $10 \times \frac{1}{2} = 5$

## సెక్షన్ – IV

18. చైనా కమ్యూనిస్టు పార్టీకి బలమైన పునాది వేసిన అంశాలు- ( )

A) మంచూ వంశం B) పంచవర్ష ప్రణాళికలు

C) భూ సంస్కరణలు, జాతీయీకరణ D) సామ్రాజ్యవాదం

19. కింద పేర్కొన్న హిట్లర్ చర్యల్లో మీరు దేన్ని ప్రశంసిస్తారు? ( )

A) ఆర్య జాతి ఆధిపత్యం నెలకొల్పుతానని వాగ్దానం చేయడం

B) ప్రజలను కదిలించే అద్భుత ప్రసంగాలు ఇవ్వడం

C) రాజకీయ ప్రత్యర్థులను అరెస్టు చేయడం

D) పొరుగు దేశాలతో యుద్ధాలు చేయడం

20. మొదటి ప్రపంచ యుద్ధం ముగింపు ( )

A) 1918 ఆగస్టు, 11 B) 1918 జులై, 11

C) 1918 అక్టోబరు, 11 D) 1918 నవంబరు, 11

21. ఫాసిజం కిందివాటిలో ఏ దేశానికి సంబంధించింది? ( )

A) జర్మనీ B) రష్యా C) జపాన్ D) ఇటలీ

22. సన్-యెట్-సెన్‌కి సంబంధించి సరైంది- ( )

i) ఆధునిక చైనా నిర్మాత ii) ఇతడి సిద్ధాంతాలు సన్, మిన్ చుయి

A) i, ii సరైనవి B) i, ii సరైనవి కావు

C) i సరైంది D) ii సరైంది

23. జర్మనీలో నియంతృత్వం ఏ చట్టం ద్వారా ఏర్పడింది? ( )

A) ఎటాకింగ్ యాక్ట్ B) కమ్యూనిస్టు C) ఎనేబ్లింగ్ యాక్ట్ D) కొమన్ టర్న్

24. నైజీరియాలోని చమురు వనరుల్లో అధిక భాగం ఆగ్నేయ భాగంలో ఉన్నాయి. చమురు లాభాల్లో అధిక భాగం తమకు చెందాలని ఆ ప్రాంత ఈబూలు భావిస్తారు. ఈ సమస్యకు సరైన పరిష్కారం... ( )

A) చమురు లాభాలు బహుళజాతి కంపెనీలు పొందడం

B) ఆ ప్రాంత ప్రజలే అధిక లాభాలు పొందడం

C) ఒక ప్రాంత సహజ వనరులను ఆ ప్రాంత అభివృద్ధికే ఉపయోగించడం

D) సహజ వనరులు దేశసంపద కాబట్టి దేశ ప్రజలందరికి చెందడం

www.eenadupratibha.net

**25.** ప్రచ్ఛన్న యుద్ధం అంటే... ( )

A) అణుయుద్ధం

B) సంప్రదాయ యుద్ధం

C) మాటల ప్రచారం ద్వారా ఒకరినొకరు ద్వేషించుకోవడం

D) అంతరిక్ష యుద్ధం

**26.** రష్యాలో లెనిన్ తర్వాత కమ్యూనిస్టు పార్టీ నాయకుడు ( )

A) చర్చిల్ B) పుతిన్

C) స్టాలిన్ D) హోచిమన్

**27.** ఆర్.ఎస్.ఎస్.ను విశదీకరించగా ( )

A) రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘం B) రాష్ట్రీయ సేవక్ సంఘం

C) రాష్ట్రీయ సోషల్ సర్వీస్ D) రాష్ట్రీయ సేవక్ సర్వీస్

## PART – B

**సమాధానాలు**

**18-C; 19-B; 20-D; 21-D; 22-A; 23-C; 24-D; 25-C; 26-C; 27-A.**

**రచయిత: బొమ్మిడి నారాయణ రావు**

www.eenadupratibha.net
www.eenadupratibha.net